క్లుప్తంగా

వృద్ధుల కేసులు సత్వరం పరిష్కరించండి



ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న సీనియర్ సిటీజన్లు

సిరిసిల్లకల్చరల్: వేధింపులకు గురవుతున్న వృద్ధ తల్లిదండ్రుల కేసులను త్వరగా పరిష్కరించాలని ఆల్ సీనియర్ సిటీజన్ల సంఘం అధ్యక్షుడు చేపూరి బుచ్చయ్య ఆర్డీవోకు గురువారం విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన బిడ్డల భవిష్యత్ కోసం జీవితకాలం పాటు ఎన్నో త్యాగాలు చేసిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యానికి గురిచేస్తున్న ఉదంతాలు అభివృద్ధిచెందుతున్న సమాజానికి క్షేమం కాదన్నారు. తమ వినతికి సానుకూలంగా స్పందించిన ఆర్డీవోకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ జనపాల శంకరయ్య, ఏనుగుల ఎల్లయ్య, దొంత దేవదాస్, అంకారపు జ్ఞానోభ, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

వుమెన్ ఎంపవర్మెంట్ ర్యాలీ



ర్యాలీ ప్రారంభిస్తున్న కౌన్సిలర్ నీరజ

సిరిసిల్లఅర్బన్: తెలంగాణ రాష్ట్ర ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం మహిళా విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి చేపట్టిన వుమెన్ ఎంపవర్‌మెంట్ ర్యాలీ గురువారం సిరిసిల్లకు చేరింది. కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్ స్వాగతం పలికి ర్యాలీ ప్రారంభించారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ మహిళా విభాగం సభ్యులు లక్ష్మిబహెన్, సుప్రియ, మీనాక్షీ, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ విలీనంపై హర్షం



క్షీరాభిషేకం చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

గంభీరావుపేట: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గంభీరావుపేట మండల కేంద్రంలో ఆర్టీసీ ఉద్యోగులు గురువారం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు చంద్రయ్య, రవీందర్, జలంధర్, రామరాజు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కొరత..

- విద్యార్థులు ఉన్నా.. ఉపాధ్యాయులు లేరు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- పట్టించుకోని ఉన్నత విద్యాశాఖ అధికారులు
- ఇదీ మండలంలో ప్రభుత్వ పాఠశాలల తీరు



వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠాలను బోధిస్తున్న ఉపాధ్యాయురాలు

వేములవాడఅర్బన్: ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలను మన ఊరు–మన బడి. మన బస్తీ–మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో వసతి గదులు, మౌలిక వసతులను ఏర్పాటు చేస్తోంది. అన్ని సౌకర్యాలుండి విద్యార్థుల హాజరు శాతం ఎక్కువ ఉన్న పాఠశాలల్లో సైతం ఉపాధ్యాయుల కొరత వెంటాడుతోంది. ఇప్పటికైనా ఉన్నత విద్యాధికారులు దృష్టి సారించి పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

వేములవాడలో 39 ప్రభుత్వ పాఠశాలలు, అలాగే వేములవాడ రూరల్ మండలంలో 23 ప్రభుత్వ పాఠశాలలు మొత్తం 62 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు వస్తున్నా, ఉపాధ్యాయుల కొరత వల్ల ఇబ్బందిగా మారిందని ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అంటున్నారు. పాఠశాలలు ప్రారంభమై నెలన్నర అవుతున్నా, ఇప్పటి వరకు సమస్య అలానే ఉందని అంటున్నారు.

స్పందించని అధికారులు

వేములవాడ మండలం కొడుముంజ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం పూర్తయినా నిరుపయోగంగా ఉంచారు. దీంతో గ్రామంలోని విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లాల్సి వస్తోందని, ఫీజులు చెల్లించడం కష్టంగా మారిందని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఈ పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించి పాఠశాలను ప్రారంభించాలని గ్రామస్తులు ఎన్నోసార్లు విద్యాధికారులకు తెలియజేసినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలు ఇవే..

➡ వేములవాడ పట్టణంలోని న్యూఅర్బన్ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 52 మంది విద్యార్థులు ఉన్నారు. ఒక్క ఉపాధ్యాయుడే ఉన్నారు. మరొకరు కావాల్సి ఉంది.

➡ వేములవాడ పట్టణంలోని అర్బన్ కాలనీలోని ఎంపీపీఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో 42 మంది విద్యార్థులు ఉన్నారు. ముగ్గురు ఉపాధ్యాయులు అవసరం కాగా, కేవలం ఒక్క ఉపాధ్యాయుడు నెట్టుకువస్తున్నారు.

➡ వేములవాడ పట్టణంలోని ఎస్సీ కాలనీలోని ఎంపీపీఎస్‌లో 103 మంది విద్యార్థులు ఉన్నారు. ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. మరో ఇద్దరు ఉపాధ్యాయులు కావాలి.

➡ వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 320 మంది విద్యార్థులకు ఏడుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. మరో ఏడుగురు ఉపాధ్యాయులు అవసరముంది.

➡ సంకెపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 70 మంది విద్యార్థులుండగా, ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారు. మరో ఇద్దరు ఉపాధ్యాయులు కావాలి.

➡ వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 105 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. మరో ఇద్దరు ఉపాధ్యాయులు కావాలి.

➡ వేములవాడ రూరల్ మండలం బాలరాజుపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ సబ్జెక్ట్ బోధించేందుకు ఉపాధ్యాయుడు కావాల్సి ఉంది.

ఇప్పటికే తెలియజేశాం



వేములవాడలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరో ఏడుగురు ఉపాధ్యాయులు అవసరం ఉందని తెలియజేశాం. ఉన్న వారితో అన్ని సబ్జెక్టులు చెప్పడం ఇబ్బందిగా ఉంది. ఉపాధ్యాయులను కేటాయించాలి.

– ప్రమీల, ప్రధానోపాధ్యాయురాలు, వేములవాడ

ఉన్నతాధికారులకు తెలియజేశాం



వేములవాడలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని లిస్టును తయారు చేసి ఉన్నత విద్యాధికారులకు తెలియజేశాం. త్వరలోనే ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తాం.

– భూక్య బన్నాజీ, ఎంఈవో, వేములవాడ

నిరసనల హోరు



గంభీరావుపేట: గంగిరెద్దుకు వినతిపత్రం అందిస్తున్న పంచాయతీ కార్మికులు

గంభీరావుపేట/తంగళ్లపల్లి/బోయినపల్లి: తమ సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 29వ రోజుకు చేరింది. గురువారం పంచాయతీ కార్మికులు గంగిరెద్దుకు వినతిపత్రం అందించి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి తమ డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. నిరసన దీక్షలో గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రాష్ట్ర కమిటీ సభ్యురాలు లింగంపల్లి కృష్ణవేణి, ఉపాధ్యక్షుడు కంసాని రవీందర్ పాల్గొన్నారు.



తంగళ్లపల్లిలో గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె

రైతు రుణమాఫీపై హర్షం

జిల్లా వ్యాప్తంగా సంబరాలు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



ఎల్లారెడ్డిపేటలో క్షీరాభిషేకం చేస్తున్న తోట ఆగయ్య



సిరిసిల్లఅర్బన్: క్షీరాభిషేకం చేస్తున్న గడ్డం నర్సయ్య



ఇల్లంతకుంట: క్షీరాభిషేకం చేస్తున్న సిద్ధం వేణు

సిరిసిల్లఅర్బన్/ఎల్లారెడ్డిపేట/వేములవాడ/వేములవాడఅర్బన్/వేములవాడరూరల్/చందుర్తి/ఇల్లంతకుంట/రుద్రంగి/బోయినపల్లి/గంభీరావుపేట/కోనరావుపేట/ముస్తాబాద్/తంగళ్లపల్లి/కోనరావుపేట: రైతు రుణమాఫీ చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించడాన్ని హర్షిస్తూ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు గురువారం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి సీఎం కేసీఆర్ రైతు రుణమాఫీ చేశారని, రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, జెడ్పీ వైస్‌చైర్మన్ సిద్ధం వేణు, ఎంపీపీ బూర వజ్రమ్మ, పర్లపల్లి వేణుగోపాల్, పిల్లి రేణుక, వంగ కరుణ, భూల, జనగామ శరత్‌రావు, జెడ్పీటీసీలు ఏశ వాణి, మ్యాకల రవి, చీటీ లక్ష్మణ్‌రావు, కొమిరిశెట్టి విజయ, కళావతి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, పల్లె నర్సింహారెడ్డి, గొస్కుల రవి, కత్తెరపాక కొండయ్య, వెంకటస్వామిగౌడ్, గుజ్జుల రాజిరెడ్డి, సురేందర్‌రావు, మల్యాల దేవయ్య, ఏఎంసీ చైర్మన్లు ఏనుగుల శ్రీనివాస్, సంజీవ్, లెంకల సత్యనారాయణరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు జీల కిషన్, తిప్పని శ్రీనివాస్, గుండారపు కృష్ణారెడ్డి, భూపతి సురేందర్, భాస్కర్ గౌడ్, బండ నర్సయ్య, సెస్ డైరెక్టర్లు ఆకుల దేవరాజం, హరిచరణ్‌రావు, కృష్ణహరి, గంగారాం, కొట్టెపెల్లి సుధాకర్, నారాయణరావు, మల్లేశం, అంజిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు అగ్గిరాములు, కల్వకుంట్ల గోపాల్‌రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వైస్ ప్రిన్సిపాల్‌కు సన్మానం



సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

వేములవాడఅర్బన్: అంతర్జాతీయ స్థాయి ఉత్తమ పరిశోధన పురస్కారం అందుకున్న వేములవాడ మండల అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తిరుకొవెల శ్రీనివాస్‌ను ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు గురువారం సన్మానించారు. కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు..

ఎల్లారెడ్డిపేట: జాతీయ స్థాయి ఉత్తమ సామాజిక సేవా కార్యకర్త అవార్డు అందుకున్న ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డిని గురువారం మున్నూరు కాపు సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.

కాంగ్రెస్ ఉద్యమాలతోనే రైతు రుణమాఫీ

ముస్తాబాద్: కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుల కోసం చేసిన ఉద్యమాల ఫలితంగానే ప్రభుత్వం దిగివచ్చి రైతు రుణమాఫీ చేసిందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. ముస్తాబాద్‌లో విలేకరులతో గురువారం మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్‌ను అనుసరించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుల రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు. సమావేశంలో ఎంపీటీసీ శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ నిమ్మల రవి, దీటి నర్సింలు, మహేశ్‌రెడ్డి, బాల్‌రెడ్డి, అనిల్, రాజనర్స్, అంజనేయులు, విజయ్‌రెడ్డి, నరేశ్ ఉన్నారు.

మినీ స్టేడియం పనుల పరిశీలన

బోయినపల్లి: మండల కేంద్రంలోని మినీ స్టేడియం రోడ్డు నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే రూ.5 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు జోగినిపల్లి ప్రేమ్‌సాగర్‌రావు తెలిపారు. గురువారం స్థానిక నాయకులతో కలిసి మినీ స్టేడియం స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు చెన్నాడి అమిత్ కుమార్, పీఈటీ సంతోష్ బోయిని, గుంటి శంకర్, నాయకులు నిమ్మ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పద్మశాలి యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ

సిరిసిల్లటౌన్: పద్మశాలి యుద్ధభేరి బహిరంగ సభ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం సిరిసిల్లలో అట్టహాసంగా జరిగింది. స్థానిక పద్మశాలి సంఘంలో జరిగిన కార్యక్రమంలోయుద్ధభేరి ఆహ్వాన కమిటీ సభ్యుడు లగిశెట్టి శ్రీనివాస్, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు గోలి వెంకటరమణలు ఆహ్వానించి మాట్లాడారు. ఆగస్టు 13న కోరుట్లలో జరిగే సభకు సిరిసిల్ల పట్టణం నుంచి కులబాంధవులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. జిల్లా పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు గోనె ఎల్లప్ప, కొండ ప్రతాప్, మోర రవి, గాజుల బాలయ్య, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుండ్లపెల్లి పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

కుమారుడిని కిడ్నాప్ చేశాడని భర్తపై ఫిర్యాదు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని అల్మాస్‌పూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న తన కుమారుడిని కాపుకాచి స్కూల్ నుంచి బయటకు రాగానే తన భర్త మరో ఇద్దరితో కలిసి కిడ్నాప్ చేశారని ఇస్లావత్ వాణి ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాలు. అల్మాస్‌పూర్‌కు చెందిన గుగులోతు లక్ష్మ్‌–లింగంల కూతురు వాణికి కోనరావుపేట మండలం నిమ్మపల్లికి చెందిన ఇస్లావత్ మోహన్‌తో 2012లో వివాహమైంది. వీరికి ఇద్దరు కొడుకులు జశ్వంత్, అశ్విత్. కొన్నాళ్ల తర్వాత ఇద్దరి మధ్య గొడవలు రావడంతో తల్లిగారింటికొచ్చింది. కరీంనగర్ హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్న పెద్దకొడుకును తన భర్త అక్కడి నుంచి తీసుకొచ్చి తనతోనే ఉంచుకుంటున్నాడని, చిన్నకొడుకును అల్మాస్‌పూర్ స్కూల్ నుంచి గురువారం తీసుకెళ్లాడని ఫిర్యాదు చేసింది. తన భర్తతోపాటు సోమారిపేటకు చెందిన మోత్యా, చందర్‌లపై ఫిర్యాదు చేసింది. వారిపై చర్యలు తీసుకొని, తన ఇద్దరు కొడుకులను అప్పగించాలని ఫిర్యాదులో కోరింది.

వృద్ధులకు ఊత కర్రల సాయం

ముస్తాబాద్: మండలం మోహినికుంటలో 50 మంది వృద్ధులకు చేతి ఊత కర్రలను ముస్తాబాద్ అయ్యప్ప ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చీటి జితేందర్‌రావు గురువారం అందజేశారు.

రోడ్లను బాగు చేయాలి

బోయినపల్లి: వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన బాగు చేయాలని యువజ కాంగ్రెస్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు నాగి శేఖర్ పేర్కొన్నారు.

నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ



కోనరావుపేటలో మాత్రలు వేస్తున్న ఎంపీపీ చంద్రయ్య



తంగళ్లపల్లిలో పంపిణీ చేస్తున్న ఎంపీపీ మానస

తంగళ్లపల్లి/కోనరావుపేట/ముస్తాబాద్/రుద్రంగి/చందుర్తి/ఎల్లారెడ్డిపేట/గంభీరావుపేట/బోయినపల్లి: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అల్బెండజోల్ మాత్రలను పంపిణీ కార్యక్రమాన్ని తంగళ్లపల్లిలో ఎంపీపీ పడిగెల మానస, కోనరావుపేటలో ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య, ముస్తాబాద్ జెడ్పీ ఉన్నత బాలికల పాఠశాలలో సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, రుద్రంగి జెడ్పీ హైస్కూల్‌లో ఎంపీపీ గంగం స్వరూపారాణి, జెడ్పీటీసీ గట్ల మీనయ్య, చందుర్తిలో పీహెచ్‌సీ వైద్యాధికారి సంపత్ ప్రారంభించారు. మెడికల్ అధికారులు స్నేహ, రేఖ, రామకృష్ణ, వేణుమాధవ్, ఎంపీటీసీ చారి, ప్రిన్సిపాల్ సాగర్, సూపర్‌వైజర్ ఆరె మహేందర్, సర్పంచ్ గాండ్ల సుమతి, హెచ్‌ఈవో యాదగిరి, ప్రధానోపాధ్యాయుడు రవీందర్, విక్రుర్తి లక్ష్మీనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్డీవోను కలసిన సిబ్బంది



ఆర్డీవోను కలుసుకున్న రెవెన్యూ సిబ్బంది

వేములవాడ: వేములవాడ ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన మధుసూదన్‌ను గురువారం స్థానిక రెవెన్యూ సిబ్బంది డిప్యూటీ తహసీల్దారు వహిదొద్దీన్, సీనియర్ అసిస్టెంట్ సృజన, సిబ్బంది కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్లు

భూపతి

గంభీరావుపేట: గంభీరావుపేట మండల తహసీల్దార్‌గా భూపతి గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన మధుసుదన్‌రెడ్డి ఇటీవల నిజామాబాద్ జిల్లాకు బదిలీపై అయ్యారు.

వీర్నపల్లి తహసీల్దార్‌గా ఉమారాణి



ఉమారాణి

వీర్నపల్లి: మండల నూతన తహసీల్దార్‌గా ఉమారాణి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తఫాజుల్ హుస్సేన్ నిజామాబాద్ జిల్లాకు బదిలీ కాగా, సిద్దిపేట జిల్లాలో విధులు నిర్వహించిన ఉమారాణి వీర్నపల్లి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

తహసీల్దార్‌గా శ్రీనివాస్ బాధ్యతలు



శ్రీనివాస్

చందుర్తి: చందుర్తి తహసీల్దార్‌గా శ్రీనివాస్ గురువారం బాధ్యతలు చేపట్టారు. జగిత్యాల జిల్లా కథలాపూర్ తహసీల్దార్‌గా పనిచేసిన శ్రీనివాస్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా బదిలీపై వెళుతున్న తహసీల్దార్ మజీద్‌ను మండలంలోని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు సన్మానించారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు



వేములవాడఅర్బన్: అనుపురంలో..

కోనరావుపేట/ఎల్లారెడ్డిపేట/వేములవాడఅర్బన్: కోనరావుపేట మండలం మంగళ్లపల్లి, ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట, వేములవాడ మండలం అనుపురం గ్రామాల్లో గురువారం పశువైద్య శిబిరాలను నిర్వహించారు. పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ కోసం టీకాలు వేశారు. పశుపోషణ గురించి రైతులకు వివరించారు. పశువైద్యాధికారి అంజిరెడ్డి, రేణుక, సర్పంచులు దేవానందం, కొండపల్లి వెంకటరమణారావు పాల్గొన్నారు.

గంజాయి సేవిస్తున్న నలుగురి అరెస్టు

- 400 గ్రాముల గంజాయి స్వాధీనం



గంజాయి నిందితులను అరెస్టు చూపుతున్న ఎస్సై

ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రం శివారులో గంజాయి సేవిస్తున్న నలుగురు యువకులను గురువారం రాత్రి అరెస్టు చేసినట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. ముస్తాబాద్‌లోని దేశాయి బీడీ కంపెనీ వద్ద అనుమానాస్పదంగా ఉన్న యువకులను ప్రశ్నించగా.. వారి వద్ద గంజాయి లభించిందని ఎస్సై తెలిపారు. ముస్తాబాద్‌కు చెందిన ఆరుట్ల సతీశ్, మందాటి చందు, గూడెంకు చెందిన పడాల వెంకటసాయి, ఎల్లారెడ్డిపేటకు చెందిన శివరాత్రి తిరుపతిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరి వద్ద 400 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

సంక్షిప్త వార్తలు

వర్క్ బుక్స్ పంపిణీ

చందుర్తి: స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం ప్రభుత్వం సరఫరా చేసిన వర్క్‌బుక్స్‌ను మండల కోఆర్డినేటర్ బోయిన్‌పల్లి తిరుపతి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గురువారం అందజేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ఇల్లంతకుంట: మండలంలోని వంతడుపుల గ్రామానికి చెందిన సుదగోని భూమయ్య రూ.60 వేలు, పిల్లి పవన్ రూ.13 వేలు, కీసరి రాజు రూ.15,500, సావనపెల్లి బాలవ్వ రూ.16 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సర్పంచ్ కట్ట వెంకట్‌రెడ్డి అందజేశారు.

రూ.లక్ష ఎల్‌వోసీ

తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లి గ్రామానికి చెందిన ఒగ్గు దేవయ్య నరాల బలహీనత వ్యాధితో బాధపడుతుండగా చికిత్స కొరకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ నుంచి రూ.లక్ష ఎల్‌వోసీని సర్పంచ్ గనప శివజ్యోతి, ఎంపీటీసీ బుస్స స్వప్నతో కలిసి అందజేశారు.

ఒత్తిడిని తట్టుకోగలగాలి

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్‌ఎస్‌ఎస్ యూనిట్, బ్రహ్మ కుమారీస్ వారి ఆధ్వర్యంలో స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌పై గురువారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, బ్రహ్మ కుమారీస్ సంస్థ శ్రీలత, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీ సభ

తంగళ్లపల్లి: ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ సభ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లచ్చాలు తెలిపారు. తంగళ్లపల్లి, నేరెళ్ల, లక్ష్మీపూర్, మండెపల్లి, ఓబులాపూర్, చింతలఠాణ, బద్దెనపల్లి, తాడూర్ గ్రామాల్లో సామాజిక తనిఖీ గ్రామసభలు గురువారం నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గ్రామసభలు ముగిశాయి.

నోట్‌బుక్కులు అందజేత

వేములవాడఅర్బన్: అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీకామ్ తృతీయ సంవత్సరం విద్యార్థిని సుష్మాకు సుమారుగా రూ.5 వేల విలువ చేసే పుస్తకాలను, నోట్ బుక్కులను, స్టేషనరీని కళాశాల అధ్యాపకులు మల్లారెడ్డి గురువారం అందించారు.

పరామర్శ

తంగళ్లపల్లి: మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు మాజీ ఉప సర్పంచ్ బిగుళ్ల సురేష్ తల్లి ఇటీవల మరణించగా బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య గురువారం పరామర్శించి సంతాపం తెలియజేశారు.

వైద్య శిబిరానికి స్పందన

ముస్తాబాద్: స్థానిక రైతువేదికలో భవన నిర్మాణ కార్మికుల కోసం గురువారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో కార్మికులకు డాక్టర్ దూస సందీప్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.